అంధత్వ నివారణకే కంటివెలుగు


వేములపల్లిలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


దేవరకొండలో మున్సిపల్ చైర్మన్‌కు కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, అడిషనల్ కలెక్టర్ కుష్బుగుప్తాతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడలోని రైతువేదిక భవనం, బాపూజీనగర్ వడ్డెర కమ్యూనిటీ హాల్, వెంటకాద్రి పాలెం గ్రామంలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

కొండమల్లేపల్లి : కంటి వెలుగు దేశానికే ఆదర్శమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం , ఎంపీడీఓ బాలరాజురెడ్డి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దూదిపాల రేఖ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పస్నూరి సరస్వతమ్మ, సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, కేసాని లింగారెడ్డి, ఉప సర్పంచ్ రాజలింగం, పంగ లాలయ్య, డాక్టర్ రసూల్ పాల్గొన్నారు.

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించిన పలువురికి ఆయన కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, శిరందాసు కృష్ణయ్య, వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి గ్రామంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ గురువారం కంటివెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శర్మ, సర్పంచ్ విద్యావతి, వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంతో పాటు హోమంతాలపల్లి, మదనాపురం గ్రామాల్లో గురువారం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీపీ కొండూరు భవాని, సర్పంచ్‌లు ఉడుతల అఖిల, ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ ఎల్లంకి వరలక్ష్మిఅశోక్, నల్లవెల్లి సదానందం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి మండలంలోని సీతల్‌తండాలో గురువారం ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ చందులాల్, ఎంపీటీసీ బాసిరెడ్డి భార్గవి, ఎంపీడీఓ ఖాజాఅస్గర్‌ఆలీ, ఎంపీఓ పద్మ పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం

అడవిదేవులపల్లి : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ కోరారు. గురువారం అడవిదేవులపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి కంటి వెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరీ, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, తహసీల్దార్ రఘు, స్పెషల్ ఆఫీసర్ శ్రీద్వారక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మండల వైద్యాధికారులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని పులిమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగును గురువారం మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ పీడీ రాజ్‌కుమార్, అనుముల ఎంపీపీ పేర్ల సుమతి ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని అన్నారం గ్రామంలో కంటి వెలుగును జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ లక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, పులిమామిడి సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కొండ రమేష్, మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, నాయకులు ఉన్నారు.

పెద్దవూర : రెండో విడత కంటి వెలుగును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ అనురాధసుందర్‌రెడ్డి కోరారు. గురువారం పెద్దవూర మండలంలోని శిర్సనగండ్ల గ్రామపంచాయతీలో కంటివెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి నాయక్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, నాయకులు గజ్జల లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, చామకూరి లింగారెడ్డి, మెండె సైదులు, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంతోపాటు పడమటితండాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాధవరం సునీత గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్.శైలి, ఎంపీడీఓ గిరిబాబు, ఎస్‌ఐ సురేష్, సర్పంచ్ మేకల సాయమ్మ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లి రైతు భవనంలో గురువారం వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత కంటివెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, వైద్యాధికారి ప్రియాంక పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని బాలాజీనగర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగును ఎంపీపీ ధీరావత్ నందినిరవితేజ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంగోతు లలిత, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు వీరకోటిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి పోరెడ్డి నాగమణి, తహసీల్దార్ ఖాదర్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎస్‌ఐ మామిడి రవికుమార్, డాక్టర్లు నాగేశ్వర్ రావునాయక్, సర్పంచ్ వాంకుడోతు రవీందర్ నాయక్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు పీహెచ్‌సీలో ఎంపీపీ పోకల శ్రీవిద్య కంటివెలుగును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, సర్పంచ్ యాతం లక్ష్మి, ఎంపీటీసీ కళింగారెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, డాక్టర్ సంజయ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చందంపేట : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూన్సావత్ పార్వతి కోరారు. గురువారం చందంపేట మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగును ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కవిత, ఎంపీటీసీ నోముల మల్లయ్య, డాక్టర్ చందునాయక్, సాధిక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


అడవిదేవులపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలాజీనాయక్


హాలియా : పులిమామిడిలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు


డిండి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సునీత


మాడ్గులపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీవిద్య

సద్వినియోగం చేసుకోవాలి

నాగార్జునసాగర్ : రెండో విడత కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కోరారు. గురువారం నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్‌జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, నిమ్మల ఇందిర, మంగ్తానాయక్, నాగశిరీష, ఆదాసు నాగరాణి, ఎస్‌ఐ రాంబాబు ఉన్నారు.


నందికొండ మున్సిపాలిటీలో కంటి పరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం : త్రిపురారం మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగును ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఎంపీపీ పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భరతీ, తహసీల్దార్ కేసీ ప్రమీలా, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి హైస్పీడ్ ఇంటర్‌నెట్ సౌకర్యం


దాతలను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్‌ఎస్‌పీ క్యాంప్‌లో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయానికి బీఎస్‌ఎన్‌ఎల్ ఏజీఎం అంజయ్య, ఏఈ వెంకటేశ్వర్లు సహకారంతో లయన్స్ క్లబ్ ద్వారా గురువారం హైస్పీడ్ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పీడీజీ ముడుంబై రామానుజాచార్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, పాశం రవీందర్ రెడ్డి, కోలా సైదులు, పాశం మాదవరెడ్డి, గుండా రామారావు, గుండా రాంబాబు తదితరులున్నారు.

'సాక్షి' స్పెల్ బీలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్: నల్లగొండలో గత నెల 18వ తేదీన 'సాక్షి' దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ పరీక్షలో మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న సెమీ ఫైనల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజన్ గురువారం తెలిపారు. కాగా.. ఈ పరీక్షల్లో కేటగిరీ– 2లో 4వ తరగతి చదువుతున్న ఎం. ప్రద్యుమ్న, కేటగిరీ– 3లో 7వ తరగతి చదువుతున్న అశ్వతి, కారుణ్య, ఇందులత, కేటగిరీ– 4లో 8వ తరగతి చదువుతున్న ధాత్రిరెడ్డి, 9వ తరగతి చదువుతున్న సమియాఫిర్దోస్, ఎస్.అరుణ్‌దత్తులతో పాటు 10వ తరగతి చదువుతున్న ప్రతీక సెమీ ఫైనల్‌కు ఎంపికయ్యారు. ఈమేరకు విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించింది.

డ్రెయినేజీ పనుల పరిశీలన


సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీలో ఎంపీపీ దూదిపాల రేఖ గురువారం పర్యటించారు. ఎంపీటీసీ నిధులతో వేయించిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పర్యవేక్షించారు. బృహత్ ప్రకృతి వనం దగ్గర లక్ష్మినగర్ కాలనీలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండడంతో విద్యుత్ ఏఈ దేవోజిని పిలిపించి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఆమె వెంట ఉపసర్పంచ్ ముడావత్ మంగ్యానాయక్, గుండాల రాజేశ్, గుండాల ప్రశాంత్, వస్కుల కృష్ణ, మహేందర్ తదితరులున్నారు.

క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపో కార్యాలయంలో శుక్రవారం డయల్ యువర్ డీఎం నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా అందించాలని పేర్కొన్నారు. సెల్ నంబర్ 9959226311ను సంప్రదించాలని ఆయన కోరారు.

నిబంధనలు పాటించాలి


రేషన్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న డీటీ

దేవరకొండ : రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రేషన్ నిల్వలు, పంపిణీ వంటి వివరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని, లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ దుకాణాల వద్ద విధిగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు పరిశుభ్రత పాటించాలన్నారు. మూసి ఉన్న పలు రేషన్ దుకాణాలకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి జ్యోతి ఊరేగింపు

మిర్యాలగూడ : వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ స్వాములు గురువారం అమ్మవారి జ్యోతి ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

చింతపల్లి : దేవరకొండ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఈనెల 29న నిర్వహించనున్న విరాట్ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దేవరకొండ సంచాలక్ సుదర్శన్ కోరారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్, సత్యం, బొడ్డు శ్రీను, బ్రహ్మచారి, అనీల్‌రెడ్డి, మహేశ్, జంగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పోలేపల్లి సర్పంచ్ బ్రహ్మచారి

చింతపల్లి : మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్‌లో సర్వే నంబర్ 240లోని ప్రభుత్వ భూమిలో గతంలో కొందరు పొందిన అక్రమ పట్టాలు తక్షణమే రద్దు చేయాలని సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి కోరారు. ఈమేరకు గురువారం తహసీల్దార్‌కు విశాలాక్షికి వినతిపత్రం అందజేశారు.

నేడు అనుముల మండల సర్వసభ్య సమావేశం

హాలియా : హాలియా పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అనుముల మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పేర్ల సుమతి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

స్నేహితుడికి ఆర్థిక చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన కసిరెడ్డి నరేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్నాడు. దీంతో త్రిపురారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996–97 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సమకూర్చిన రూ. 52వేల ఆర్థికసాయాన్ని గురువారం మండల కేంద్రంలో కసిరెడ్డి నరేష్ నివాసంలో ఆయనకు అందజేశారు.

ఏఈఎల్‌సీ చర్చి ఉత్సవాలు

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని ఏఈఎల్‌సీ చర్చి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ ఎడ్ల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చర్చి డెలిగేట్స్ జి.లూథర్ పిల్లి శ్రీనివాస్, సంఘం పెద్దలు కోటేశ్వర్‌రావు, సంజీవరావు, కొరె శేఖర్, పీటర్, విజయ్ పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



మిర్యాలగూడ : నిందితుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఐద్వా నాయకులు


మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

మిర్యాలగూడ : గుర్రంపోడు మండలానికి చెందిన ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని అన్నారు. గురువారం ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వేములపల్లి మండల కేంద్రంలో అత్యాచార నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి చల్లబొట్ల చైతన్య, ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, కోటేష్, వెంకటేశం, రజియా, నర్సమ్మ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపం వద్ద నిరసన

మిర్యాలగూడ టౌన్ : దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేటలో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంతకుముందు బాలిక చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం నియోజకవర్గ కన్వీనర్ సందెనబోయిన జయమ్మ, జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ మహిళా సంఘం నాయకురాళ్లు, నాయకులు దుర్గా రమణ, చేగొండి మురళియాదవ్, ఫారూఖ్, బంటు వెంకటేశ్వర్లు, సునీత ఉన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి

మిర్యాలగూడ అర్బన్ : బాలిక మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్, ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని బాలికల వసతి గృహంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మైనర్ బాలికను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్‌నాయక్, వీరన్న, ఉపేందర్, అహల్యారెడ్డి తదితరులున్నారు.


కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మహిళా నాయకులు, విద్యార్థులు

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఎంపీపీ వంగాల అధ్యక్షతన జరిగిన సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరుకాలేదు. హాజరైన సగం మంది అధికారులు నివేదికలు అందించలేకపోయారు. ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ సరిత, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, తదితరులు

సొంత భవనాలు కరువు

- తిరుమలగిరిలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు
- మండల కేంద్రంగా ఏర్పడి ఆరేళ్లయినా ఊసేలేని నిర్మాణాలు
- సరైన వసతులు లేక అధికారుల ఇబ్బందులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి గ్రామపంచాయతీ మండల కేంద్రంగా ఏర్పాటై ఆరేళ్లు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు. అంతకు ముందు అనుముల మండలంలో తిరుమలగిరి ఓ గ్రామంగా ఉండేది. ప్రస్తుతం పేరుకే మండల కేంద్రం.. మౌలిక వసతులు మాత్రం పూర్తిగా కొరవడ్డాయి.

అద్దె భవనాల్లో అన్ని సమస్యలే..

మండల కేంద్రంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖ కార్యాలయాల్లో సిబ్బందికి సరిపడా గదులు, ఇతర సౌకర్యాలు లేక ఆయా శాఖల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది విధులు నిర్వహించడానికి, దస్త్రాలను పదిల పరచడానికి తగిన స్థలం లేక ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తహసీల్దార్లకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించడంతో సమస్య మరింత తీవ్రమైంది. పోలీస్ శాఖకు సౌకర్యాలతో కూడిన కార్యాలయం లేకపోవడంతో వ్యవసాయశాఖ సబ్‌మార్కెట్‌లోని ధాన్యం నిలువచేసే గోదాంలో పోలీస్‌స్టేషన్ కొనసాగిస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం మొన్నటి వరకు అద్దె భవనంలో కొనసాగగా, గత సంవత్సరం నుంచి మండల కేంద్రంలోని రైతు వేదిక వ్యవసాయశాఖ కార్యాలయంగా మార్చారు. విద్యాశాఖ కార్యాలయ భవన నిర్మాణం నత్తనడకన సాగుతుండడంతో ఎంఈఓగా కొనసాగుతున్న అధికారి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఒక చిన్న గదిలో ఏర్పాటు చేశారు. దీంతోపాటు మహిళా సంఘాలకు పక్కా భవనం లేదు. అంతేకాకుండా మండల కేంద్రంలో నేటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం

ప్రత్యేక చొరవ చూపాలి



తిరుమలగిరి మండలంగా ఏర్పడి ఆరేళ్లవుతున్నా నేటికీ అనుకుంత అభివృద్ధి జరగలేదు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రత్యేక చొరవ చూపాలి.

– మురి నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి

ఇబ్బందులు పడుతున్నాం



అద్దె భవనంలో సరిపడా గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం తహసీల్దార్లకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించడంతో సమస్య మరింత పెరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.

– పాండు నాయక్, తహసీల్దార్

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం


నియామకపత్రం అందజేస్తున్న ఆర్ కృష్ణయ్య

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా హాలియా పట్టణానికి చెందిన చెరుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా నిడమనూరు గ్రామానికి చెందిన పిల్లి రాజుయాదవ్ నియమితులయ్యారు. గురువారం నల్లగొండలో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చెరుపల్లి ముత్యాలు, పిల్లి రాజు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మి నారాయణ, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శేఖర్‌కు నివాళి

దేవరకొండ : బొడ్డుపల్లి శేఖర్ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం శేఖర్ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన స్మారక స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, శంషోద్దీన్, శివ, శివకుమార్, శ్రీకాంత్, జూలూరి వెంకట్రాములు, హైమావతి, పావని, జ్యోతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : మండలంలోని సుంకిశాలతండాకు చెందిన కేలావత్ సాలాకు రూ. 26వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. ఈ చెక్కును కేటీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేలావత్ రామకృష్ణానాయక్ గురువారం లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో రమావత్ లాలు నాయక్, భీమా, సోమయ్య, లచ్చు, ఘన్య, భీముడు, రవి తదితరులు పాల్గొన్నారు.

కందుకూర్‌లో కొనసాగుతున్న నిరసన


జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తరగతులను బహిష్కరించిన విద్యార్థులు

డిండి : పాఠశాల చిరునామా మార్చొద్దని డిండి మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో అఖిలపక్ష నాయకులు, జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు చేపట్టిన నిరసన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పాఠశాల గ్రామం పేరు మార్చబోమని జిల్లా ఉన్నతాధికారుల నుంచి తిరిగి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిరసన విరమించేది లేదని తెలిపారు.